నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం | అక్టోబర్ 16, 2023 | www.navatelangana.com

అగ్నిపథ్ వీరునికి సన్మానం



సన్మానం చేస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి గ్రామానికి చెందిన అగ్నిపథ్ వీరుడు మామిండ్ల బానుకు ఆదివారం అంబేద్కర్ సంఘం సభ్యులు సన్మానించారు. అగ్నిపథ్ జవాన్‌గా ఎంపికై శిక్షణ ముగించుకొని గ్రామానికి వచ్చిన సందర్భంగా సన్మానించారు. ఈసందర్భంగా సభ్యులు మాట్లాడుతూ బానును ఆదర్శంగా తీసుకొని ప్రతి యువకుడు దేశ రక్షణకు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి రాజు, మామిండ్ల శివరాజు ,పెద్ద బూరి విఠల్, మంత్రి కళావతి ,మామిండ్ల రాజయ్య మామిండ్ల నాగయ్య, మామిండ్ల సాయిలు, పెద్ద బూరి సాయికుమార్ చరణ్ తేజ , మామిండ్ల సాయిలు భూపెల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో.. ఎండుతున్న పంటలు



మద్దికుంటలో ఎండుతున్న వరి

నవతెలంగాణ-రామారెడ్డి

విద్యుత్ కోతలతో, ఆరు కాలం కష్టించిన పంట, చేతికొచ్చే సమయానికి పంటలు ఎండుతున్నాయని రైతులు గుండెను బాదుకుంటున్నారు. నలుగురికి అన్నం పెడదామని, అప్పో సప్పో చేసి, తెలిసిన వ్యవసాయాన్ని సాగు చేస్తే, కరెంటు కోతలతో రైతులు పండిస్తున్న వరి పంటలకు నీరు అందక ఎండిపోతుంటే, రైతు విలవిల పోతున్నాడు. అధికారులు వెంటనే స్పందించి పంటకు సరిపోయే విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.



మద్నూర్‌లో టపాసులు పేల్చి సంబురాలు చేసుత్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్‌లో బీఫామ్‌ల సందడి

- అభ్యర్థులకు అందజేసిన కేసీఆర్
- సంబరాలు చేపట్టిన పార్టీ శ్రేణులు



బీ ఫామ్ అందుకుంటున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి, హన్మంత్‌షిండే

నవతెలంగాణ-విలేకరులబృందం

ఎన్నికలకు రాష్ట్రంలో అన్ని పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తాజాగా ఆదివారం ఆయా అభ్యర్థులకు పార్టీ బీ ఫామ్‌లు అందజేశారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకు న్నాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 9 నియోజక వర్గాలకు గాను 8 మంది అభ్యర్థులకు బీ ఫాంలు అందజేశారు. ఆర్మూర్-జీవన్‌రెడ్డి, బాల్కొండ-ప్రశాంత్‌రెడ్డి, బోధన్-షకీల్, నిజామాబాద్ అర్బన్-బిగాల గణేశ్‌గుప్త, రూరల్-బాజిరెడ్డి గోవర్ధన్, ఎల్లారెడ్డి-జాజాల సురేందర్, బాన్సువాడ-పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జుక్కల్-హన్మంత్‌షిండే అందుకున్నారు.

మద్నూర్ : జుక్కల్ ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే హన్మంత్‌షిండేకు సీఎం కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గం లోని మద్నూర్ మండలంలో ఇతర మండలాల్లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు టపాకాయలు కాలుస్తూ సంబరాలు చేపట్టారు. మద్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో రహదారి పైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు టపాకాయలు కాల్చారు. ఈ సంబరాల కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, మద్నూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ పాకల విజయ్ కుమార్, రైతు సమన్వయ సమితి కన్వీనర్లు రజక సంఘం మండల అధ్యక్షులు, దేవిదాస్, తెలంగాణ ఉద్యమకారులు హనుమాన్లు, సుభాష్ పాల్గొన్నారు



బీ ఫామ్ జాజాల సురేందర్

బీ ఫాం అందుకున్న జాజల సురేందర్

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదివారం హైదరాబాద్ ప్రగతి భవన్ లో కేసీఆర్ చేతుల మీదుగా జాజల సురేందర్ బి ఫాం ని అందుకున్నారు. ఈ సందర్భంగా జాజల సురేందర్ మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గన్నీ ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్‌లో టికెట్ టెన్షన్..

- టికెట్ వరించేది ఎవరినో..?
- కాంగ్రెస్ ఆశావహుల ఎదురుచూపులు
- తొలి విడుతలో మూడు నియోజకవర్గాలకు అభ్యర్థుల ఖరారు
- బోధన్ నుంచి సుదర్శన్‌రెడ్డి, ఆర్మూర్ బరిలో వినయ్‌కుమార్‌రెడ్డి
- బాల్కొండ టికెట్ ముత్యాల సునీల్‌రెడ్డికే..
- ఉమ్మడి జిల్లాలో మరో ఆరు చోట్ల పెండింగ్



నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్/మోపాల్

గత అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్‌ల కేటాయింపు ఆలస్యం కావడంతో అభ్యర్థుల ప్రచారం, గెలుపులో తీవ్ర ప్రభావం చూపింది. దీంతో ఈసారి ముందస్తుగానే అభ్యర్థులను ఖరారు చేస్తుంది. ఆదివారం తొలి జాబితాలో 55 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. అయితే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గలకు గాను ప్రస్తుతం మూడు నియోజకవర్గాలకు టికెట్‌లను కేటాయించింది. బోధన్ నుంచి మరోసారి సుదర్శన్‌రెడ్డి బరిలో నిలవనున్నారు. ఆర్మూర్ టికెట్ వినయ్‌రెడ్డికి ఖరారు కాగా.. బాల్కొండ నుంచి ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డికి టికెట్ కేటాయించింది. అయితే కామారెడ్డి మినహా.. మిగతా ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచేందుకు ఎక్కువ మంది ఆశావహులు ఉండటంతో ఆ పార్టీ ఆచితూచీ అడుగులేస్తుంది. వివాదాలు లేని నియోజకవర్గాలకు ముందస్తుగా కేటాయించ డంతో.. తమకు టికెట్ వస్తుందో లేదో అని ఇతర నియోజకవర్గాల నుంచి ఆశవాహులు ఎదురుచూస్తున్నారు.

ఈసారి టికెట్‌లు ముందస్తుగా కేటాయించనున్నట్టు ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం.. అందుకు తగ్గట్టుగా ఆదివారం 55 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. వాటిల్లో నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాలకు టికెట్‌లు కేటాయించారు. ఆర్మూర్ నుంచి వినయ్‌కుమార్‌రెడ్డి, బాల్కొండ నుంచి ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి, బోధన్ నుంచి మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డికి టికెట్‌లు కాంగ్రెస్ అధిష్టానం కేటాయించింది. కాగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిజామాబాద్ అర్బన్, రూరల్, బాన్సువాడ, కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్‌కు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. కామారెడ్డి నుంచి షబ్బీర్‌అలీ ఒక్కరే దరఖాస్తు చేసుకున్న విషయం విధితమే. అయితే నిజామాబాద్ అర్బన్‌తో పాటు మిగతా చోట్ల టికెట్ కోసం ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. అర్బన్‌లో బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌తో పాటు మాజీ మేయర్ సంజయ్, కేశ వేణు, నరాల రత్నాకర్ తదితరులు పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. రూరల్‌లో మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, అరికెల నర్సారెడ్డి, నగేశ్‌రెడ్డి బరిలో నిలిచేందుకు ఎదరుచూస్తున్నారు. అదే విధంగా ఎల్లారెడ్డిలో ప్రధానంగా వడ్డెపల్లి సుభాశ్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు ప్రధానంగా టికెట్ రేసులో ఉన్నారు. జుక్కల్ నుంచి సౌదగోని గంగాధర్, గడుగు గంగాధర్, లక్ష్మీకాంతరావు ఎవరికి వారే తమకు టికెట్ వస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నారు. ఇక బాన్సువాడ నుంచి ఏకంగా 16 మంది దరఖాస్తు చేసుకున్నారు.

నిజామాబాద్ రూరల్‌లో ఉత్కంఠగా

కాగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ కోసం ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే ముగ్గు ఆశావాహులు బరిలో నిలిచేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఒకరు మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నగేష్ రెడ్డి, టీటీడీ బోర్డు మాజీ మెంబర్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి గత రెండు రోజుల నుండి మరొక పేరు తెరపైకి వస్తుంది. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు పేరు తెరపైకి వస్తుంది. దాదాపు ఆరు నెలల నుంచి భూపతిరెడ్డి, నగేష్‌రెడ్డి గ్రామ గ్రామాన తిరుగుతూ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే ప్రచార రథాలు కూడా సిద్ధం చేసుకున్నారు. ఎవరికి వారు టికెట్ తమకు వస్తుందని దీమా వ్యక్తం చేస్తున్నారు. ఎలక్షన్ దాదాపు 50 రోజులు కూడా లేదని ఇప్పటికీ తమ ప్రాంతానికి టికెట్ కేటాయించక పోవడంతో కింది స్థాయి కార్యకర్తలు నిరాశకు గురవుతున్నారు. మిగతా పార్టీలు తమ అభ్యర్థి ఎవరో తెలిసి ప్రచారానికి సిద్ధంగా ఉంటే తమ అభ్యర్థి ఎవరో తెలియక అయోమయానికి గురవుతున్నారు. కర్ణాటక ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసిన తర్వాత కార్యకర్తల్లో నూతన ఉత్తేజం పెరిగిపోయింది.

మరో రెండు రోజుల్లో రాహుల్ గాంధీ పర్యటన, రోడ్ షో ఉండడంతో గెలుపు పై దీమా వ్యక్తం చేస్తున్నారు. ఈసారి కచ్చితంగా రూరల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి సోనియాకు కానుకగా ఇద్దామని ఎదురుచూస్తున్నారు. కానీ ఎవరు తమ ఎమ్మెల్యే అభ్యర్థో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో అయోమయంలో ఉన్నారు. ముగ్గురు అభ్యర్థిలో కూడా టికెట్టు ఎవరికొస్తుందో అని రోజు రోజుకి వారి గుండెల్లో గుబులు పరిగెడుతున్నాయి.

ముగ్గురిలో ఒకరికి టికెట్ వస్తే ఇంకా ఇద్దరు పార్టీకి కట్టుబడి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేస్తారా లేదా అలాగే టికెట్ రాని వారికి అధిష్టానం బుజ్జగించాలంటే కూడా అధిష్టానానికి తలకు మించిన భారమవుతుంది. ఈ నియోజకవర్గంలోని కాంగ్రెస్‌లో వర్గపోరు ఎక్కువగా ఉంది.

ఎవరికి వారే యమునా తీరే అన్న పరిస్థితి నెలకొంటుంది. జనాభా ప్రాతిపదికన తీసుకున్న కూడా పెద్ద నియోజకవర్గంగా ఉంది. భౌగోళిక పరంగా కూడా ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కంటే పెద్ద నియోజకవర్గం రూరల్ నియోజకవర్గం. గత పది సంవత్సరాల నుండి ప్రతిపక్షంలో ఉండడం వల్ల కార్యకర్తలు నిరాశ గురై ఈసారి కచ్చితంగా రూరల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసి తమ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బుధ, గురువారాల్లో తుది జాబితా ప్రకటించనున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం పేర్కొన్న నేపథ్యంలో అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.



భూపతిరెడ్డి



అరికెల నర్సారెడ్డి



నగేశ్‌రెడ్డి

తొమ్మిది అవతారాలతో అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపన



మండపంలో తొమ్మిది విగ్రహాల ఏర్పాటు

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో 9 అమ్మవారు విగ్రహాలతో ప్రతిష్ఠించడం ఆకట్టుకుంది. గ్రామంలో గత 8 సంవత్సరాలుగా నవరాత్రులలో దుర్గ దేవి ప్రతిష్టాపన చేస్తున్నామని, ఈసారి 9వ వార్షికోత్సవం సందర్భంగా దేవి 9 అవతారాలను ప్రతిష్ఠించాలని సంకల్పించామని, ఈ సందర్భంగా మహారాష్ట్ర లోని ఉమర్ ఖేడ్ గ్రామం నుంచి ప్రత్యేకంగా దేవి విగ్రహాలు తయారుచేయించి ప్రతిష్ఠించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఒకే చోట దేవి అన్ని అవతారాల దర్శనం అరుదుగా జరుగుతుంది కాబట్టి భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.

అధైర్యపడి ఆత్మహత్య చేసుకోవొద్దు : జడ్పీ ఫ్లోర్ లీడర్

నవతెలంగాణ-రామారెడ్డి

విద్యార్థులారా అధైర్య పడకండి, ఆత్మహత్యలు చేసుకోవద్దని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి, బిడ్డలు ఉన్నతగా బతకాలని, మంచి చదువులు చదివించాలని ఆశించి తల్లిదండ్రులు, కష్టపడి సంపాదించిన డబ్బును పిల్లల చదువులకు పెడితే, ఐదు రూపాయల అన్నము తింటూ, కళ్ళల్లో ముల్లులు గుచ్చుకొని, చెట్ల కింద కష్టపడి చదివినా పరీక్ష తేదీలను మార్చుతూ, రాసిన పరీక్షలను రద్దు చేస్తుండటంతో కొలువులు రాకపోవడంతో బిడ్డలు అధైర్యంతో ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని, మోడీ మౌనం, కెసిఆర్ కొర్రీలతో యువత నిరాశపడుతున్నారని, రోజురోజుకు వయసు పెరుగుతున్నదంతో, ఉద్యోగం రాక, మానసికంగా కుంగిపోతున్న బిడ్డలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేలా కృషి చేస్తుందని, రాజకీయాలపై, సొంత ఆస్తులపై ఉన్న శ్రద్ధ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. ఆత్మహత్య చేసుకున్న హైదరాబాదులో ప్రవళిక, కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గోకుల్ తాండ బాదావత్ అనిల్ కుటుంబాలకు భరోసా కల్పిస్తామని, అండగా ఉంటామని పేర్కొన్నారు.

బెల్ట్‌షాప్‌పై దాడి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్దకొడప్‌గల్ మండలంలోని వివిధ గ్రామాలలో బెల్టు షాపులపై దాడులు నిర్వహించగా మండలంలోని అంజనీ గ్రామంలో స్థానిక ఎస్సై కోనారెడ్డి దాడులు నిర్వహించారు. బీర్లు, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బెల్ట్ షాప్‌ల నిర్వహించే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మ్యానిఫెస్టోల్లో రైతుల సమస్యలు చేర్చాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్



మాట్లాడుతున్న మూడ్ శోభన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నవంబర్ 30న రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలలో రైతాంగ సమస్యలు చేర్చాలని తెలంగాణ రైతు సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నామ్‌దేవ్‌వాడలోని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, జిల్లా అధ్యక్షులు గంగాదరప్ప, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి సిర్ప లింగం, రైతు సంఘం జిల్లా నాయకులు భీమన్న, లక్ష్మణ్, కేసరి పద్మ, సుశీల, అరిఫ్, ఉస్మాన్ ఖాన్, లక్ష్మి మాట్లాడారు. పసుపు, ఎర్ర జొన్న రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలిలని, బోధన్, సారంగాపూర్ చక్కర ఫ్యాక్టరీ తెరవాలని, లబ్ధిదారులకు ఎస్ ఎస్ ఎఫ్ ఇచ్చిన భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'సమగ్ర భూ సర్వే నిర్వహించి ధరణిలో ఉన్న లోపాలన్నింటిని పరిష్కరించాలి. ప్రతి మూడు గ్రామాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించాలి. జిల్లా స్థాయిలో భూసార పరీక్షలు జరిపి పంటల ప్రణాళికను రూపొందించాలి. రాష్ట్ర అవసరాలకు తగినట్లుగా పంటల ప్రణాళిక ఉండాలి. రాష్ట్రానికి విత్తన చట్టం తప్పనిసరిగా ఉండాలి. నాణ్యతలేని విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆ తరువాత కంపెనీల నుండి వసూలు చేసుకోవాలి. రాష్ట్రంలోని వ్యవసాయ బావులకు 24 గంటల నాణ్యమైన కరెంటు అందుబాటులో ఉంచాలి. విద్యుత్ షాక్ వల్ల రైతులు, పశువులు చనిపోయినచో వారికి రూ.5 లక్షల వరకు పరిహారం చెల్లించాలి.సన్న, చిన్నకారు రైతుల రుణాలు మొత్తం మాఫి చేయలి. అకాల వర్షాలు, అధిక వర్షాలు, వడగండ్ల వాన, కరువులు, అడవి జంతువుల నుండి పంట నష్టం జరిగినప్పుడు పరిహారం ఇవ్వాలి. పంటలకు, రైతులకు భీమా సౌకర్యం వర్తింపజేయాలి. 18 నుండి 75 సంవత్సరాల వయస్సుగల రైతులకు రైతుబీమా వర్తింప జేయాలి. రాష్ట్రంలో ధరల నిర్ణయాక కమీషన్ ఏర్పాటు చేయాలి. అన్ని పంటలకు సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు 50 శాతం కలిపి నిర్ణయించే సూత్రం. (సి2ం50) ప్రకారం మద్దతు ధరలను నిర్ణయించి కొనుగోళ్ళు చేయాలి. కౌలు రైతులను గుర్తించి 2011 చట్టం ప్రకారం వారికి "రుణ అర్హత కార్డులు" ఇవ్వాలి. పంట రుణాలు, పంటల బీమా, రైతుభీమా, ప్రభుత్వ పథకాలను కౌలు రైతులకు వర్తింపజేయాలి. 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి. పోడు భూములు సాగు చేస్తున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలి. ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి. సహకార సంఘాలకు కేరళలో లాగా సహకార వ్యవస్థలో డిపాజిట్లు చేయాలి. స్వల్పకాలీక, దీర్ఘకాలిక రుణాలు ఇవ్వాలి. వ్యవసాయోత్పత్తులను కొనుగోలు చేయాలి. రైతులకు అదనపు ఆదాయం వచ్చే విధంగా ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని' డిమాండ్ చేశారు.

కన్న కొడుకుని చంపిన తండ్రి

- పొలం అమ్మిన డబ్బుల్లో వాటా అడిగాడని ఘాతుకం

నవతెలంగాణ-నవీపేట్

పొలం అమ్మిన డబ్బుల్లో వాటా అడిగాడని కొడుకును కర్రతో కొట్టి హత్య చేశాడో తండ్రి. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలోని మోకన్ పల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. నార్త్ రూరల్ సీఐ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మోకన్ పల్లి గ్రామానికి చెందిన సంగెం కిషన్ భార్య గత కొన్ని రోజులుగా మృతి చెందగా తన వ్యవసాయ భూమిని తొమ్మిది లక్షలకు అమ్మాడు. వచ్చిన డబ్బులలో తనకు వాట కావాలని, తండ్రి రెండో వివాహం చేసుకునే విషయంలో కుమారుడు శ్రీకాంత్(26) ఘర్షణకు దిగగా తండ్రి కిషన్ నెట్టి వేయడంతో తలకు బలమైన గాయం కాగా ఆపైన కర్రతో తలపై కొట్టడంతో అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడి భార్య రూప అలియాస్ శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని సీఐతో పాటు ఎస్ఐ యాదగిరి గౌడ్ పరిశీలించారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



మార్కెట్‌కు బతుకమ్మ కళ

నవతెలంగాణ-బోధన్



కాగితం బతుకమ్మలు

బోధన్ లో ఆదివారం జరిగిన మార్కెట్ లో మహిళలు సోమవారం అంతటా జరుపుకునే బతుకమ్మ పండగ కోసం గునుగు పూలు, తంగెడు పూలు, పూల బతుకమ్మలు కొనుగోలు చేస్తూ సందడి చేశారు .గునుగు పూలు 20/-లకు కట్ట, తంగెడు పూలు 10/-లకు, పేపర్ బతుకమ్మలు 80/-ల నుంచి 2000/-ల రూపాయల వరకు ధరలకు విక్రయించారు. బంతిపూలు కిలో 80/-ల చొప్పున వ్యాపారులు విక్రయించారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మద్యానికి బానిసై అప్పుల బాధ తీర్చలేక మనోవేదనతో యువకుడు గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని అర్గుల్‌లో గ్రామంలో చోటుచేసుకుంది. జక్రాన్‌పల్లి ఎస్సై తిరుపతి వివరాల ప్రకారం.. అర్గుల్ గ్రామానికి చెందిన బొల్లం ముఖేష్ (24) గ్రామంలో పలుచోట్ల బాకీలు చేస్తూ అవి ఎక్కువ కావడంతో శనివారం ఉదయం తన పొలం వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మందు తాగానని తన స్నేహితుడికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా ఆర్మూర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి, అటు నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి తండ్రి బొల్లం మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD
ARB. NO. 299 of 2022

Between:

M/s.Panduranga Chit Fund Private Limited, Armoor. Dist: Nizamabad, represented by it's Foreman/Director Mr.P.Linga Goud.

...Disputant

And

Saike Anil Kumar & Others

Opponents

To

Opp.Nos.

1.Saike Anil Kumar, S/o.Rajaram H.no.4-40, Post: Degaom. Mdl:Armoor, Dist: Nizamabad.

2.Muda sadanandam, S/o.Devidas, Occu:S.A.ZPHS, Post:Issapally, Mdl:Armoor, Dist:Nizamabad

3. Noonavath Sikinder, S/o.Murali, Occu: Civil Asst. Surgeon, P.H.C., Post: Kalledi, Mdl: Makloor, Dist: Nizamabad.

4.Karpe Madhu, S/o Gangadhar, Occu: TSRTC Conductor, StaffNo.677302, R/o H.No.10-16/2, Post: Mosra, Mdl:Varni, Dist: Nizamabad.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 15.11.2023 at 10.30 A.M. you are called upon hereby to appear in person before the Hon' ble Deputy Registrar of Chits/Arbitrator. Nizamabad on the said date failure of which the dispute will be heard and decided expartee.

// By order of the Deputy Registrar of Chits/Arbitrator //

Sd/-
Deputy Registrar of chits/Arbitrator, Kavitha Complex, Nizamabad.

గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నవతెలంగాణ-బోధన్
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం సాలురా మండలంలోని సాలూరా క్యాంప్, కోపర్తి క్యాంప్ గ్రామాలలో జోరుగా గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అమలు చేసే 6గ్యారంటీ స్కీమ్‌లను ప్రచారం చేశారు. అనంతరం బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డికే బీ-ఫాం ఇవ్వడంతో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సాలురా మండల పార్టీ అధ్యక్షులు మందర్నా రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, సాలురా క్యాంపు సర్పంచ్ శీనన్న, అల్లే రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ హన్మండ్లు, చీల శంకర్, రవి, గడ్డం రమేష్, సతీష్, శంకర్, ప్రకాష్ గంగారాం పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబరాలు


సంబరాలు జరుపుకుంటున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రేగుంట దేవేందర్ మాట్లాడుతూ కేసిఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో సబ్బండ వర్గాలకు న్యా యం చేసేలా ఉందన్నారు.అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అందరికీ న్యాయం జరిగే విధంగా తయారు చేశారన్నారు. కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో నియోజకవర్గంలో వేముల ప్రశాంత్ రెడ్డి గెలుపు, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ హైట్రిక్ గెలుపు ఖాయమైందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



- మోపాల్ ఎస్సై గంగాధర్

నవతెలంగాణ-మోపాల్
ఆదివారం నుంచి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్నందున ఉత్సవ కమిటీ నిర్వాహకులు శరన్నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని మోపాల్ ఎస్సై గంగాధర్ అన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చినందుకు ప్రతీదీ క్షుణ్ణంగా తనిఖీ చేయనున్నట్టు తెలిపారు. అలాగే ఎటువంటి ఇబ్బందున్న 24 గంటలు తాము అందుబాటులో ఉంటామని ఏ అవసరం ఉన్నా తమకు ఫోన్ చేయొచ్చని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లోని యువకులందరూ భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని డీజే లాంటివి సౌండ్ సిస్టం ఎక్కువగా పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే పోలీస్ వారికి కూడా కచ్చితంగా సహకరించాలని కోరారు.

బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బోధన్
ఈనెల 18న బోధన్ పట్టణంలో భారత్ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే బతుకమ్మ సంబరాలను మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సాలుర మండల భారత్ జాగృతి కన్వీనర్ బాసర్ శివకాంత్ పటేల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో 10వేల మంది మహిళలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ బతుకమ్మ సంబరాలకు భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే షకీల్ అమేర్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సంబరాలలో సాలురా మండలంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

270 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

- హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్న పోలీసులు



అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్
నిజామాబాద్ నగర శివారులో కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సీపీ కల్మేశ్వర్ సంగావర్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఏసిపి రాజశేఖర్ రాజు, టాస్క్‌ఫోర్స్ సీఐ అజయ్, అంజయ్య కంఠేశ్వర్ బైపాస్ ప్రాంతంలో తనిఖీలు ఆదివారం నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా రాజస్థాన్‌కు చెందిన కంటైనర్ లారీలో హైదరాబాద్ నుండి మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న సుమారు 270 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం పరుచుకున్నారు. ఇందులో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, విచారణ నిమిత్తం రూరల్ పోలీసులకు అప్పజెప్పారు. రేషన్ బియ్యం విలువ లక్షల్లో ఉంటుందని అక్రమంగా తరలిస్తున్న నిర్వాహకులు, లారీ డ్రైవర్ ను విచారించగా పేర్లపై కేసులో నమోదు చేసినట్లు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ తెలిపారు.

విజయవంతంగా ముగిసిన యాదవ వధూవరుల వివాహ పరిచయ వేదిక


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్
యాదవ వధూవరుల వివాహ పరిచయ వేదిక విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో దాదాపు 46 జంటలు పాల్గొన్నాయని జిల్లా యాదవ సంఘం కోశాధికారి, వేదిక కమిటీ సభ్యులు కట్ట మహేష్ యాదవ్ తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారికి భోజన సౌకర్యం కల్పించామని తెలిపారు. ఈ వేదిక ద్వారా 20 జంటలు ఒక్కటయ్యారని అన్నారు. ఈ వేదిక ప్రతి సంవత్సరం కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా యాదవ వధూవరుల వివాహ పరిచయ వేదిక కమిటీ సభ్యులు, బాల్కొండ నియోజకవర్గ యాదవ సంఘం కన్వీనర్ శ్రీకాంత్ యాదవ్, గోల్కొండ మహేష్ యాదవ్, చింతాల గంగాధర్ యాదవ్, ఏట్టెం మహేష్ యాదవ్, గడ్డం సాయన్న యాదవ్, సాగర్ యాదవ్, రాజమల్లు యాదవ్, మెరుగు సురేష్ యాదవ్, నరేంధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్వచ్ఛ కాలనీ


పిచ్చి మొక్కలను తొలగిస్తున్న కాలనీవాసులు

నవతెలంగాణ-ఆర్మూర్
పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో ప్రతి ఆదివారం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ కాలనీ, సమైక్య కాలనీ కార్యక్రమంలో భాగంగా 20వ ఆదివారం సామాజిక భవనం ముందర ఉన్న రోడ్డుపై శ్రమదానం నిర్వహించారు. కాలనీ వాసులంతా కలిసి సామాజిక భవనం ముందర రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కలను పీకేశారు. పారలతో చెత్తా చెదారాన్ని తొలగించారు. దాదాపు గంటపాటు శ్రమించి సామాజిక భవనం సమీపంలో రోడ్డు పరిసరా లను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ అని పెద్ద ఎత్తున నినాదా లు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గోసికొండ అశోక్ మాట్లాడుతూ కాలనీని పరిశుభ్రంగా ఉంచడానికి గత 20 వారాలుగా స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పారిశుధ్య లోపం వల్లే వైరల్ జ్వరాలు వస్తున్నాయని, కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు సుంకే శ్రీనివాస్, కార్యదర్శి కొంతం రాజు, ఆలయ కమిటీ కోశాధికారి ఎర్ర భూమయ్య ఎల్టీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గులాబీ శ్రేణుల హర్షం

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల,
- ఎమ్మెల్యేలకు భీఫామ్‌లు అందజేయడంతో సంబురాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం


సంబరాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

కంఠేశ్వర్: బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌లోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఎన్నికల మ్యానిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, బడుగు బలహీనవర్గాలకు మేలు చేకూర్చేలా బి.ఆర్.ఎస్ పార్టీ మ్యానిఫెస్టో కలిగి ఉన్నందున బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, బి.ఆర్.ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు, సూదం రవి చందర్, బి.ఆర్.ఎస్ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మరోసారి కెసిఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకోవడంతో పాటు, సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల చేసినందున హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మోపాల్ మండల అధ్యక్షుడు మోచ్చ శ్రీనివాస్, ఎంపీపీ లతా కన్నీరం, జడ్పిటిసి కమలా నరేష్ ఆధ్వర్యంలో బాణ సంచాలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మోచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ ఖచ్చితంగా రూరల్ నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించుకుంటామని, హ్యాట్రిక్ విజయం అందిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు. అలాగే టైగర్ గోవన్నను తట్టుకునే శక్తి మిగతా పార్టీలకు లేదని, గోవన్న మీద పోటీ చేయడం అంటే మైసమ్మ తల్లికి పొట్టేలును బలి ఇచ్చినట్టు ఉంటుందని ఆయన తెలిపారు. కచ్చితంగా ఈసారి లక్ష ఓట్ల మెజార్టీతో గోవర్ధన్ గెలిపించుకుంటామని ప్రత్యర్థి పార్టీలకు డిపాజిట్ కూడా రానివ్వమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ముత్యంరెడ్డి, క్యాతం రవి, సిద్ధార్థ, పరశురాం చైర్మన్‌లు ఉమాపతిరావు, నిమ్మల మోహన్‌రెడ్డి, నాయకులు కెంపు భూమయ్య, ఎంపీటీసీ ముత్తెన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్, సాలూర మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ సంబరాలు..

బోధన్: బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా 3వ సారి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌కే సీఎం కేసీఆర్ బీ-ఫాం ఇవ్వడంతో ఆదివారం బోధన్ మండలంలోని ఏరాజ్ పల్లిలో, సాలూర మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణ సంచా పేల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గిర్ధవర్ గంగారెడ్డి, బుద్దె రాజేశ్వర్, డిసీసీబి డైరెక్టర్ జి.శరత్, బోధన్, సాలూర మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సంజీవ్ కుమార్, నర్సయ్య ఏఎంసీ వైస్‌చైర్మన్ షకీల్, బోధన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ మండలాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గణేష్ పటేల్, మజర్, సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, బిఆర్ఎస్ నాయకులు సురేష్, శివకాంత్ పటేల్, చందూర్ సాయరెడ్డి, ఎస్‌కే మౌలానా, ఎరాజ్‌పల్లి నాయకులు గోపాల్, దాస్, గంగారెడ్డి, సుభాష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిత్వం ఇప్పటికే ఖరారైన ఆశన్నగారి జీవన్‌రెడ్డికి ఆదివారం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ బీ-ఫారం అందజేశారు. జీవన్‌రెడ్డి బీ-ఫారం తీసుకోవ డంతో నియోజ కవర్గ ప్రజల్లో హర్షాతి రేకాలు వ్యక్తమ య్యా యి.


బీ ఫాం అందుకుంటున్న జీవన్‌రెడ్డి

గులాబీ శ్రేణుల సంబురాలు నియోజకవర్గ వ్యాప్తంగా మిన్నంటాయి. జీవన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తూ గులాబీ శ్రేణులు బాణసంచా కాలుస్తూ, స్వీట్లు పంచుకుంటూ ఆనందోత్సవాలు జరుపుకున్నారు. నియోజకవర్గమంతా పండుగ వాతావరణం నెలకొంది. పట్టణమంతా బీఆర్ఎస్ కార్యకర్తల కోలాహలంతో సందడిగా కనిపించింది. ఆర్మూర్ స్థానం నుంచి మళ్లీ జీవన్‌రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఆయన హ్యాట్రిక్ విజయంపై బీఆర్ఎస్ దృష్టి సారించింది.

సంస్థ నియమాలకు కట్టుబడి ఉండాలి

- భారత్ జాగృతి జిల్లా అధ్యక్షులు అవంతి కుమార్


సంబరాలు జరుపుకుంటున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి
భారత జాగృతి సంస్థాగత నియామాకాలలో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదేశానుసారం జిల్లా ప్రధాన కార్యదర్శి నవీనా చారి సూచనల మేరకు ఆదివారం ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గౌడ కమ్యూనిటీ హాల్లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో భారత్ జాగృతి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అవంతి కుమార్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయి చరణ్ ఆధ్వర్యంలో భారత జాగృతి సంస్థ బలోపేతం కోసం మండల కన్వీనర్లను నియమించినట్టు తెలిపారు. డిచ్‌పల్లి మండల కన్వీనర్ బెడద భాస్కర్, ఇందల్వాయి మండల కన్వీనర్ లావుడ్యా మహిపాల్, జక్రాన్‌పల్లి మండల కన్వీనర్ ఆకుల శ్రీకాంత్, ధర్పల్లి మండల కన్వీనర్ బేల్‌దారి ధర్మేష్, సిరికొండ మం డల కన్వీనర్ సంగెం జయానంద్, మోపాల్ మండల కన్వీనర్ మేడ్పుల్ కైలాస్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ కొర్ర సంతోష్ నాయక్‌కు బాధ్యతలు అందజేసి నియామకపత్రా లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బాధ్యులు సంస్థ ఆశయాలకు కట్టుబ డి శక్తివంచన లేకుండా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి ప్రత్యేక కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు అవంతి కుమార్ సూచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా చూడాలని పేర్కొన్నారు. వీరందరి నియామకం వెంటనే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి సీనియర్ నాయకులు గంగాధర్ గౌడ్, మల్లెల గంగాధర్, అవుసుల రాము, గంగదాస్, జాగృతి కార్యకర్తలు అరవింద్, ఎల్.నరేష్ నాయక్, బి.పవన్ నాయక్, మహిపాల్ నాయక్, సుమన్ నాయక్, గణేష్ నాయక్, గంగాధర్, సురేష్, నితీన్, గణేష్, నిఖిల్, సాయిప్రసాద్, జీవన్, సుధాకర్, సాయి, నాందేవ్, నరేష్, రూపేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

మొరం మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న సిపిఐఎం మండల కార్యదర్శి కొండ గంగాధర్

నవతెలంగాణ-మాక్లూర్
అక్రమంగా తరలిస్తున్న మొరాన్ని అడ్డుకునేందుకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినందుకు ఫిర్యాదు దారుడిపై మూకుమ్మడిగా 15 మంది దాడి చేశారని, మొరం మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐఎం మండల కార్యదర్శి కొండ గంగాధర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాదాపూర్ గ్రామంలోని 934, 935 సర్వేనెంబర్లు ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు రాజేశ్వర్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా అతని ఇంటి పైకి దాడి చేస్తూ 'మాకు అడ్డు తగులుతావురా. బతుకచ్చిన వాడ. నిన్ను టిప్పర్ కింద వేసి తొక్కుతాం'. అని బూతు మాటలు తిట్టుకుంటూ దారుణంగా దాడి చేశారని తెలిపారు. అదేవిధంగా అతని భార్యను కూడా 'భర్తను అదుపులో ఉంచుకో. లేకపోతే నడిరోడ్డులో టిప్పర్‌తో తొక్కిస్తాం'. అనేటువంటి అహంకార పూరితమైనటువంటి మాటలు తిడుతూ కొట్టారని తెలిపారు. రాజేశ్వర్ దళితుడు కొంతమంది వీడిసి పెద్ద మనుషులు అడ్డుకున్నా ఆగకుండా దాడి చేశారని తెలిపారు. కనీసం 15 మంది కొట్టారని, ఈ విషయమై వెంటనే ఎస్ఐకి సమాచారం ఇవ్వగా కానిస్టేబుల్‌ను పంపి నివారించారు. ఈ విధంగా దారుణమైన మాఫియాను జిల్లా కలెక్టర్ కూడా శాసించే స్థితికి రావడం అనేటువంటిది దురదృష్టకరమైనటువంటి విషయం అన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా తహశీల్దార్, ఆర్ఐకి తెలియజేసినా, వినతిపత్రం ఇచ్చినప్పటికీ కూడా వారు ఏమీ చేయని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులనుకాపాడి, దోషులపై కఠిన చర్యలు తీసుకొని, అట్రాసిటీ కేసులు నమోదు చేసి బాధితుడికి న్యాయం చేయాలని సిపిఐఎం డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని అన్నారు.

ప్రజా, రైతు వ్యతిరేక ప్రభుత్వాలను నిలదీయండి

- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య



మాట్లాడుతున్న న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-డిచ్‌పల్లి
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు ఉద్యమాలు వస్తున్నాయని, ఈ ఎన్నికలలో మరోసారి ప్రజలను, రైతులను, మోసం చేయడానికి అనేక కుట్రలతో వస్తున్నారని వారి విధానాలను నిలదీస్తామని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. ఆదివారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో పార్టీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగి ప్రవళికది ఆత్మహత్య కాదని అది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆయన అన్నారు. వరుసగా గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలను రద్దు చేస్తూ నిరుద్యోగ యువతతో బీఆర్ఎస్ ప్రభుత్వం టిఎస్‌సి ప్రజల ముందు, తెలంగాణ సమాజం ముందు, ఉద్యోగుల ముందు వీరి రంగు బయటపడిందని పేర్కొన్నారు. తెలంగాణలోనే సహకార రంగంలో కొనసాగి మూతపడిన సారంగాపూర్ చక్కెర కర్మాగారాన్ని తెరిపించి నడిపిస్తామన్న మాటకు 9ఏండ్లు పట్టిందన్నారు. 95 యాక్టు ప్రకారం ఫ్యాక్టరీపైన ఉన్న అప్పులను మాఫీ చేసి రైతులకు అప్పజెపితే రైతులే నడుపుకుంటారని ఆయన అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగం, ఉపాధి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాక ముందు 240 కోట్ల మద్యం ఆదాయం వస్తే, ప్రస్తుతం 40 వేల కోట్ల ఆదాయం మద్యం ద్వారా పెంచుకుందని ఎక్కడ చుసినా గ్రామాలలో బెల్టు షాపుల ద్వారా ప్రజల్ని మద్యం మత్తులో ముంచుతుందని ఆయన మండిపడ్డారు. పంటలు చేతికొస్తున్న రైతులకు మద్దతు ధరలు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తుందని, స్వామినాథన్ సూచనలు అమలు చెయ్యడం లేదని, ఎంఎస్పి మద్దతు గ్యారంటీ చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు లాభసాటి ధరలను అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ.. పంటలకు మద్దతు ధరలను ఇవ్వాలని సిఫార్సు చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బోనస్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. దళితులకు 3 ఎకరాలు భూమి, గృహలక్ష్మి, నిరుద్యోగ భృతి తదితర పథకాలన్నీ ప్రజల్ని మోసం చేయడానికని ఆయన అన్నారు. రైతు ప్రజావ్యతిరేక పథకాలు చేపట్టిన ప్రభుత్వాలు మళ్ళీ మోసం చెయ్యడానికి కొత్త వాగ్దానాలతో ముందుకు వస్తున్నాయని, వారిని ప్రజలు నమ్మవద్దని భూమయ్య అన్నారు. కార్యక్రమంలో రూరల్ కార్యదర్శి జేపీ గంగాధర్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, నాయకులు టి.కృష్ణగౌడ్, అగ్గు ఎర్రన్న, బండమీద నర్సయ్య, చిన్నయ్య, బి.దేవస్వామి, ఎం.భారతి, వి.సాయినాథ్, డి.బన్సి తదితరులు పాల్గొన్నారు.

షకిల్‌కు బీ ఫామ్ అందజేత



నవతెలంగాణ-బోధన్
త్వరలో రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఆదివారం బీ- ఫాంలను అందజేశారు. బోధన్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమేర్‌కు 3వ సారి బోధన్ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటిస్తూ బీ-ఫాం అందించారు. దాంతో బోధన్ మండలంలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ హర్షం వ్యక్తం చేశారు.

ప్రవళికది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

- ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్


మాట్లాడుతున్న ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
గ్రూప్ 2 వాయిదా వేయడంతో ఆత్మహత్యకు పాల్పడిన ప్రవళిక అసలు తను గ్రూప్ 2 అప్లై చేయలేదని ఆత్మహత్యకు కారణం ప్రేమ వ్యవహారమే అని పోలీసులు చెప్పడం సిగ్గుచేటని ఎన్.ఎస్.యు.ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ అన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రవళిక అంత స్పష్టంగా సూసైడ్ నోట్ రాసి చనిపోతే పోలీసులు బీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారి ప్రవళిక ఆత్మహత్యకు కారణం ప్రేమ వ్యవహారం అని ఆమె వ్యక్తిత్వంపై పలుచని వ్యాక్యాలు చేస్తున్నారని, నిజంగా ప్రేమ వ్యవహారమే కారణమైతే అంత స్పష్టంగా సూసైడ్ నోట్ ఎందుకు రాసి చనిపోతుందని ప్రశ్నించారు. ఉద్యోగం రావడం లేదని ఒక నిరుద్యోగ యువతీ ఆత్మహత్య చేసుకుంటే ఆమె వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా వారి కుటుంబాన్ని అవమానపరిచే విధంగా పోలీసులు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. పోలీసులు, నిరుద్యోగుల ఆగ్రహావేశాలకు గురికాక తప్పదని పోలీసులు కేవలం బి.ఆర్.ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేస్తూ తప్పుడు స్టేట్మెంట్లు ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎన్నికల ముందు నిరుద్యోగ యువతీ ఆత్మహత్య చేసుకుంటే దాని ప్రభావం బి.ఆర్.ఎస్ పార్టీపై పడుతుందని గ్రహించిన కొందరు నాయకులు నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించేందుకు పోలీసులతో కొత్త నాటకానికి తెర లేపారని, ఆత్మహత్య చేసుకుని చనిపోయిన అమాయకపు నిరుద్యోగ యువతీ ప్రవళికపై పోలీసులు చేసిన వ్యాఖ్యలు వారి కుటుంబాన్ని మరింత కుంగుబాటుకు గురిచేసే విధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగుల ఆత్మహత్యలకు ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ నిర్లక్ష్యమే కారణమన్నారు. గ్రూప్ 2 కోసం 10 లక్షల మంది ప్రిపేరయ్యారని, 2014 నుంచి ఇప్పటివరకు 120 నోటిఫికేషన్లు విడుదలయ్యాయని తెలిపారు. గడిచిన 26 నెలల్లో 26 నోటిఫికేషన్లు విడుదల చేశారని, దీనికోసం 6 లక్షల మంది ప్రిపేరయ్యారన్నారు. ప్రస్తుతం ఆ అరులక్షల మంది నిరుద్యోగులు రోడ్లపై ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా నాయకులు అష్రఫ్ నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దూపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని దూపల్లి గ్రామంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు ఐఎఫ్‌టియు నాయకులు కాషా రవి, ఎస్‌కే నసీర్ పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ కింద 50 రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. లేబర్ కార్డు ఉన్న వారందరూ వైద్య పరీక్షలు చేయించుకున్నారని వారు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శశికాంత్, కాశిఫ్ కలీం, ఆకాంక్ష, చందులత, శంకర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.


ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రమస్తులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
3
సోమవారం | అక్టోబర్ 16, 2023 | www.navatelangana.com

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి



నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన వేంపల్లి పోశెట్టి ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో బాధపడుతూ ఆకస్మికంగా మృతి చెందారు. మామిడిపల్లి గ్రామం మున్సిపాలిటీలో విలీనం కాకముందు గ్రామ అభివృద్ధిలో నిర్విరామ సేవలు చేసినట్టు గ్రామస్తులు తెలిపారు. స్థానిక కౌన్సిలర్లు ఆకుల రాము, మేడిదాల రవి గౌడ్, కోనపత్రి కవిత కాశీరాం, మాజీ ఎంపీటీసీ రాజ గంగారాం, వీడిసి సభ్యులు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

గ్రామంలో విజయదశమి వేడుకలు ప్రారంభం

- ఉప్లూర్‌లో భక్తులను ఆకర్షిస్తున్న కర్రతో చేసిన దుర్గాదేవి దారు శిల్పం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



దుర్గాదేవిని తీసుకొస్తున్న గ్రామస్తులు

మండలంలోని ఆయా గ్రామాల్లో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దేవి మండపాలలో ఆదివారం అమ్మవారి విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండపాలను అందంగా అలంకరించారు. దేవి విగ్రహాలతో ఊరేగింపులు నిర్వహించారు. మండలంలోని ఉప్లూర్‌లో లలితా పరమేశ్వరి దేవస్థానంలో కర్రతో చేసిన దుర్గాదేవి ధారు శిల్పం భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. మండపం వద్ద ఈజిప్ట్ నాగరికతను తెలియజేస్తూ మండపంలో అలంకరించారు.

వరి కోత యంత్రాలలో దళారుల దందా



- గ్రామాల్లో ప్రారంభమైన వరి కోతలు
- కమీషన్లతో రైతులకు టోపీ
- నష్టపోతున్న రైతులు
- పట్టించుకోని రైతు సంఘాలు

నవతెలంగాణ-లింగంపేట్

వరి పంటలు సాగు చేసిన రైతులకు వరి కోతల సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు. కోతలు ప్రారంభ దశలో ఉండగా.. వరికోత యంత్రాలు తీసుకొచ్చే దళారుల దందా మొదలైంది. ఖరీఫ్ సీజన్లో వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి అప్పులు చేసి వరి పంటను సాగుచేశారు రైతులు. కాగా పంట కోతకు వచ్చిన దశలో వరి కోత యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో దళారులు దీనినే ఆసరగా తీసుకొని కమీషన్ల పేరుతో రైతులకు టోపీ పెడుతున్నారు.

కామారెడ్డి జిల్లాలో ఖరీఫ్ సీజన్లో గత ఏడాది ఖరీఫ్ సీజన్ కంటే ఏడాది 13000 ఎకరాలకు పైగా అదనంగా సాగు చేస్తున్నారు. జిల్లాలో మొత్తం 5,23,719 ఎకరాలలో వివిధ రకాల పంటలు రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో ముఖ్యంగా వరి పంట 3,16,530 ఎకరాలలో రైతులు సాగు చేస్తున్నారు. అయితే వరి కోతలు ప్రారంభం కావడంతో గ్రామాల్లో దళారులు అడుగడుగునా ప్రత్యక్షమవుతున్నారు. దళారులు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌తో పాటు తదితర ప్రాంతాల నుంచి వరి కోత యాజమాన్యాలతో ఒప్పందం కుదుర్చుకుని గ్రామాల్లో వరి కోత యంత్రాలను దిగుమతి చేస్తున్నారు. వరి కోత యంత్రం యజమానులతో దళారులు గంటకు రూ.2100, టైర్ వరి కోత యంత్రం గంటకు రూ.1800 ఒప్పందం కుదుర్చుకుని.. రైతుల నుంచి మాత్రం చైను వరి కోత యంత్రం గంటకు రూ.2400 నుండి 2500 వరకు, టైర్ మిషన్ రూ.2000 నుంచి 2200 వరకు వసూలు చేస్తున్నారు. తద్వారా దళారులు గంటకు 200 నుంచి 300 వరకు కమీషన్లు తీసుకుంటున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నష్టపోతున్న రైతులు..

ఈ ఖరీఫ్ సీజన్లో ఆశించిన స్థాయిలో భారీ వర్షాలు కురవడంతో సన్న, చిన్నకారు రైతులు అధికశాతం వరి పంటను సాగు చేశారు. వరి నాటు నుంచి మొదలుకొని ఎరువులు, విత్తనాలు, వరినాట్లు వేసేందుకు ఎకరాకు రూ.25 వేలు రైతులకు ఖర్చవుతోంది. ఎకరాకు 20 నుంచి 25 క్వింటల్లా దిగుబడి వస్తుంది. మరోవైపు వరి పంటకు అగ్గి తెగుళ్లు, మోగి తెగులు సోకడంతో రైతులు మందులు పిచికారీ చేయడానికి ఎకరా 5000 రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అన్నీ ఖర్చులు పోనూ తమను ఏమీ మిగలడం లేదని రైతులు వాపోతున్నారు. ఏది ఏమైనా వరికోత యంత్రాల ధరలను నియంత్రించాలని రైతులు కోరుతున్నారు.

యువకుడి అదృశ్యం



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలం పుప్పాలపల్లి గ్రామానికి చెందిన ఒక యువకుడు అదృశ్యం కావడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి ఆదివారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పుప్పాలపల్లి గ్రామానికి చెందిన చాట్ల మహేష్ (29) స్వస్టిక్ కంపెనీలో సేల్స్ మెన్‌గా పనిచేస్తున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు ప్రొద్దున తన బైక్ పైన సేల్స్‌మెన్ పని పైన వెళ్లారు. తిరిగి సాయంత్రం ఇంటికి రాకపోయేసరికి బంధువులకు ఇతరులకు ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకోగా ఎక్కడ ఆచూకీ దొరకలేదు, మహేష్ భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

జన్నేపల్లి వాగులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని జన్నేపల్లి వాగులో గుర్తుతెలియని మగ మనిషి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై యాదగిరి గౌడ్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 55 నుండి 60 సంవత్సరాల వయసు గల వ్యక్తి వాగులో పడి మృతి చెంది ఉండడంతో స్థానిక కార్యదర్శి భాశెట్టి సవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన రెడ్డిపేట్‌లో చోటు చేసుకుంది.. రెడ్డిపేట గ్రామానికి చెందిన ఎర్ర సాయిలు (35) ఈనెల 10వ తేదీన రామారెడ్డి నుండి రెడ్డి పేట వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. ఆగి ఉన్న ఆటోను ప్రమాదవశాత్తు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలైయ్యాడు. చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ తరలించి చికిత్స అందిస్తుండగా ఆదివారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. తండ్రి ఎర్ర బాలరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-దోమకొండ

కడుపు నొప్పి బాధ భరించలేక వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ మురళి తెలిపిన వివరాల ప్రకారం దోమకొండ మండల కేంద్రనికి చెందిన కోరినిపాటి రవి తేజతో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా లోని దర్శి గ్రామానికి చెందిన లక్ష్మి తిరుపతమ్మతో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత కొన్ని రోజులగా కడుపు నొప్పి భరించలేక శనివారం రాత్రి దోమకొండ గ్రామం లోని ఇంట్లో ని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్ఐ తెలిపారు. మృతురాలి తండ్రి చాగంటి నాగేశ్వర్ రావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతురాలికి 16 నెలల కూతురు దేవి శ్రీ ఉంది.

వైద్య ఆరోగ్య శాఖలో142 జీవోను రద్దు చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

వైద్య ఆరోగ్య శాఖలోని 142 జీవోను రద్దు చేయాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశ్వర రెడ్డి అన్నారు. పట్టణంలోని లయన్స్‌క్లబ్‌లో ఇటీవల వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్స్‌ను రెగ్యులరైజ్ అయిన సందర్భంగా శాఖలోని ఉద్యోగులు రాష్ట్ర ఐఎన్‌టియుసి నాయకులను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 142 జీవోను రద్దు చేయాలని కోరినట్టు తెలిపారు. అలాగే రెగ్యులర్ అయిన హెల్త్ అసిస్టెంట్‌లను అభినందించారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖలోని సూపర్వైజర్ స్థాయి అధికారులు, హెల్త్ అసిస్టెంట్లు, రాష్ట్ర జిల్లా ఐఎన్టీయూసీ నాయకులు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు నటరాజన్, ప్రతాప్‌సింగ్, ఉద్యోగుల జిల్లా సలహాదారులు దాసు, సాయి, భుజంగరెడ్డి, మారుతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెండోరాలో 'సమన్వి' స్మారక క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని మెండోరా గ్రామంలో ఫ్రెండ్స్ యూత్, ఛాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో కీ:శే, ముత్యాల సమన్వి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ రెడ్డి కూతురు సమన్వి గత మూడు రోజుల క్రితం మృతి చెందగా ఆమె స్మారకార్థం నిర్వహించిన ఈ పోటీలలో గ్రామానికి చెందిన సన్‌రైజర్స్ టీం ప్రథమ స్థానంలో, ఫ్రెండ్స్ యూత్ టీం ద్వితీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు కాంగ్రెస్ యువ నాయకులు, నిమ్మల రాజేందర్ గౌడ్ చేతుల మీదుగా మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.2500, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 1000 ప్రైజ్‌మనీ, షీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ, శారీరక దృఢత్వానికి దోహద పడతాయన్నారు. యువకుల మధ్య స్నేహ సంబంధాలు కూడా పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బాల్కొండలో గంజాయి పట్టివేత

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారి బైపాస్ సమీపంలో ఆదివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా 350 గ్రాముల గంజాయిని బాల్కొండ పోలీసులు పట్టుకున్నారు. బాల్కొండ ఎస్సై కే.గోపి తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ వైపు నుండి ప్యాసింజర్ ఆటోలో ఆర్మూర్ వైపు వెళ్తున్న నిర్మల్ జిల్లా విశ్వనాథ్‌పేట్‌కు చెందిన అబ్దుల్ ముక్తార్, షేక్ రిజ్వాన్ వాహనాల తనిఖీని చూసి ఆటో దిగి పరారవడంతో గమనించిన పోలీసు సిబ్బంది వెంటపడి పట్టుకోగా వారి వద్ద గంజాయి లభించింది. డిప్యూటీ తహశీల్దార్ వినోద్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి గంజాయిని సీజ్ చేసి, ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

మొరం మాఫియాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మాదాపూర్ గ్రామంలో దామ రాజేశ్వర్ ఫిర్యాదుపై పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఆదివారం నమోదు చేసినట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. దామా రాజేశ్వర్ మాదాపూర్ గ్రామంలో మొరం అక్రమంగా రవాణా చేస్తున్నారంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు గురించి తెలిసిన సదరు వ్యక్తులు నితీన్, చరణ్, సునీల్ రావు, వెంకట్, లక్ష్మణ్, లోకేష్, నరేందర్, రవి, రమేష్ కలిసి దామ రాజేశ్వర్‌ను 'ఒరేయ్ మాలోడ.' అంటూ కులం పేరుతో వారింటికి వెళ్లి దూషించారు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మండల అధ్యక్షులు అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాల పై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అబద్దాల హామీలు దొంగ మాటలు నమ్మొద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మండల యువజన అధ్యక్షుడు ఆశ బోయిన శ్రీనివాస్, నాయకులు ముత్యం గౌడ్ శ్రీనివాస్ గౌడ్ బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

నవతెలంగాణ-దోమకొండ

కేసీఆర్‌ను కామారెడ్డి నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎంపీపీ శారద పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మేనిఫెస్టో ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దోమకొండ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద ఆదివారం టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కెసిఆర్ బీఆర్ ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారాని, బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గం లో సీఎం కెసిఆర్ పోటీ చేస్తున్నారని,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ మెజారిటీ తో సీఎం కెసిఆర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, సీడీసి చైర్మన్ నర్సయ్య, సర్పంచ్ అంజలి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు నర్సరెడ్డి, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

టికెట్ ఎవరికి వచ్చినా కష్టపడి పనిచేస్తాం

నవతెలంగాణ-లింగంపేట్

రానున్న ఎన్నికలలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ తమ సత్తా చాటుతుందని తెలుగుదేశం పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ మూడగామ మహేష్ అన్నారు. ఆదివారం లింగంపేట్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో టిడిపి గట్టి పోటీ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి టిడిపి పార్టీ తరపున ఎవరికి టికెట్ వచ్చిన కష్టపడి గెలుపు కోసం పని చేయాలన్నారు. గ్రామాల్లో తెలుగుదేశం పార్టీకి మంచి స్పందన ఉందని ఉందన్నారు. గ్రామాల్లో కష్టపడే కార్యకర్తలు అధికంగా ఉన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నయుడు అక్రమంగా అరెస్టు చేయడం చాలా బాధాకరమని రాబోవు రోజుల్లో తెలంగాణలో మరియు ఆంధ్రాలో తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో లింగంపేట్ మండల అధ్యక్షులు కొమ్ములు లక్ష్మినారాయణ, తిరుమల కిషన్, రామా జగ్గయ్య నాయక్, గంగాధర్, లింగం, అయ్యపల్లి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు ఆదివారం మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందుతుందని దీమా వ్యక్తం చేశారు. మోసపూరిత మాటలు చెప్పి అధికారం కోసం పాకులాడుతున్న బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్లకు బీమా సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-లింగంపేట్

జిల్లాలో పనిచేస్తున్న కేబుల్ ఆపరేటర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీమా సౌకర్యాన్ని కల్పించాలని కేబుల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు దురుశెట్టి అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం లింగంపేట్ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో మండల స్థాయి ఆపరేటర్ల సమావేశం నిర్వహించారు. ఇటీవల మరణించిన పోల్కంపేట్ గ్రామానికి చెందిన కీర్తి శేషులు బైరయ్య మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా కేబుల్ ఆపరేటర్ సంఘ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్లు కేబుల్ టీవీ రంగంలో పనిచేస్తున్న కేబుల్ ఆపరేటర్లకు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు, భద్రత ప్రత్యేకమైన, ఇన్సూరెన్స్ విద్య, వైద్య ,ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. రాత్రి అనక పగలు అనగ కష్టపడుతున్నటువంటి, కేబుల్ ఆపరేటర్లకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బబుజ్జన్, రమేష్, రాజు, లచ్చయ్య ప్రవీణ్ రెడ్డి, రాజకుమార్, కేబుల్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ప్రముఖుల పరామర్శ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని రాజ్య సభ సభ్యులు డి.దామోదర్ రావు, కే.ఆర్ సురేష్ రెడ్డి, లింగయ్య యాదవ్, పలువురు ఉద్యోగ సంఘాలు నేతలు, తదితరులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పరామర్శించారు. ఇటీవల మంత్రి ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ మృతి చెందారు. ఆదివారం వేల్పూర్ లోని మంత్రి నివాసంలో రాజ్యసభ సభ్యులు, ప్రముఖులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మంజులమ్మ

దేశంలో ఫాసిజాన్ని తరిమికొడదాం

- భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



నిరసన వ్యక్తం చేస్తున్న సమాఖ్య ప్రతినిధులు

భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి రాజ్యాంగ వ్యవస్థలు సంక్షోభంలో నెట్టి భారత దళారీ పాలకవర్గం ప్రజలపై ఫాసిజాన్ని అమలు చేస్తూ ప్రజాస్వామిక హక్కుల్ని కాలరాస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ మహిళల హక్కుల్ని హరించివేస్తూ నిరంతరం ప్రజలపై దాడులు కొనసాగించడాన్ని ప్రజాస్వామిక శక్తులు తిప్పి కొట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్ఎఫ్ఈడబ్ల్యు నిజామాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యాలయంలో మంద స్వరూపరాణి అధ్యక్షతన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ.. సాంస్కృతిక విలువలన్నీ పురుష నిర్మాతలే సృష్టించారని వీటికి అన్నివేళలా మహిళలే బాధితులు అవుతున్నారని ఆవేదన వెళిబుచ్చారు. దేశంలో నిర్మాణం అవుతున్న ఇండియా కూటమిని గెలిపించుకోవడం ద్వారా ఫాసిజాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రజల్ని ఆర్థికంగా దోపిడీ చేసే లక్షణం మాత్రమే ఉంటుందని కానీ ఫాసిజం మాత్రం సాంఘికంగా సాంస్కృతికంగా సామాజికం గా మానసికంగా ప్రజల్ని హింసించే దోపిడీ చేసే లక్షణాలని కలిగి ఉంటుందని, జాతి ప్రజల మధ్య కులమత విద్వేషాలని రెచ్చగొట్టి ఓట్ల పండుగ జరుపుకుంటుందని పేర్కొన్నారు. ఒకవైపు స్త్రీని దేవ తగా కొలుస్తూనే మరొకవైపు అనేక ఆంక్షలతో వివక్ష తలతో హత్యలు అత్యాచారాలతో నిత్యం మహిళా ఆత్మఘోషకు గురవుతుందని, ఈ సామాజిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భారత జాతీయ మహిళా సమాఖ్య మహిళలని కూడగట్టి మహిళా విముక్తి పోరాటంలో భాగస్వాములను చేస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు పెట్టి 33 శాతం మహిళా బిల్లు పెట్టినారు, కానీ తక్షణమే అమలు చేయడం సాధ్యం కాదని ఓబిసి రిజర్వేషన్లు పెటకపోవడాన్ని నేదునూరి జ్యోతి తీవ్రంగా ఖండించారు. వచ్చే పార్లమెంటు శాసనసభ ఎన్నికలలో 33 శాతం రిజర్వేషన్లు ఓబిసి కోట వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు మౌలిక సమస్యలు మార్క్సిజంతోనే పరిష్కారం కాగలవని, మహిళా సాధికారత సాధ్యం అవుతుందని అందుకు మహిళలంతా ప్రజా విముక్తి పోరాటా లలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్ ముందు ఫ్లగ్ కార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. అలాగే పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, హమాస్ మిలిటెంట్ల ఏరివేత పేరుతో గాజాపై ఇజ్రాయిల్ ముప్పేట దాడికి దిగుతుందని, ఇందుకోసం వాయు నౌక సైనిక దళాలు రంగంలోకి దిగి గాజా మీద తీవ్ర బాంబుల వర్షం కురిపిస్తూ అట్టడుగున ఉన్న ప్రజలను కష్టాలకు గురి చేస్తు, ఆస్తి నష్టం ప్రాణ నష్టాన్ని కలిగిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇజ్రయిల్ దాడులను అపాలని ఎన్ఎఫ్ఈడబ్ల్యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఐ సీనియర్ నాయకులు భూమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడారు. సమావేశంలో నూతన కమిటీలో జిల్లా అధ్యక్షురాలుగా సౌజన్య, ఉపాధ్యక్షులుగా జయమ్మ, ధర్మవరం హారతి, జిల్లా కార్యదర్శి మంద స్వరూపరాణి, జిల్లా సహాయ కార్యదర్శులుగా భాగ్యలక్ష్మి, వై.శిల్ప, హైమది, అంజలి, కోశాధికారిగా కవితలతోపాటు 15 మందితో జిల్లా కార్యవర్గం ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు రాజన్న, ఓమయ్య, రఘురాం, పవిత్ర, శిరీష తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల బీఆర్ఎస్ సంబరాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం



సంబురాల్లో పాల్గొన్న నాయకులు

భీంగల్ : బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ఆదివారం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూర్చేవిగా ఉన్నాయని మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి రవి, ఎంపీపీ మహేష్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు నరసయ్య, లక్ష్మణ్, ఏఎంసీ చైర్మన్ గున్వీర్ రెడ్డి, భీంగల్ సొసైటీ చైర్మన్ నర్సయ్య, నాయకులు సురేందర్, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మోర్తాడ్ : బిఆర్ఎస్ మండల నాయకులు జాతీయ రహదారి 63పై ఆదివారం సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ యావత్ తెలంగాణ ప్రజలను ఆకర్షించే విధంగా మేనిఫెస్టో విడుదల చేయడంతో కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

ధర్పల్లి : రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మూడవసారి అధిష్టానం టికెట్ అందించిన సందర్భంగా శనివారం బీఆర్ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, ఎంపీపీ నల్ల సారిక హన్మంత్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్, సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, రాజపాల్, కిషోర్‌రెడ్డి, అయ్యాగ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ముప్కాల్

సోమవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ సామ పద్మ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు మండల అభివృద్ధి అధికారి దామోదర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖలకు సంబంధించిన అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. ఈ విషయాన్ని మండల ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల స్థాయి అధికారులు గ్రహించాలని కోరారు.

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్టేట్ టీం కెప్టెన్‌గా నితీష్‌రెడ్డి



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

అండర్-23 క్రికెట్ కెప్టెన్‌గా మండలంలోని మనోహరాబాద్ గ్రామానికి చెందిన జడ్పిటిసి తనుజ శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు నితీష్‌రెడ్డి ఎంపికయ్యారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్టేట్ టీం అక్టోబర్ 26వ తేదీన గుజరాత్‌లోని రాజ్కోట్‌లో జరిగే క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత, కేసు నమోదు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం ఖండ్ గాం మంజీర నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం రాజన్న చౌరస్తా వద్ద పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ నాగనాథ్ తెలిపారు. అలాగే మంధర్న నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సాలూర క్యాంప్ వద్ద పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతి లేకుండా అక్రమ ఇసుక తరలించే వారిపై తప్పనిసరిగా చట్టరీత్య కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు బీఫాం రావడంతో హర్షాతిరేకాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలోనే ప్రకటించారు. దానిలో భాగంగా మూడోసారి బరిలోకి దిగుతున్న సందర్భంగా ఇందల్‌వాయి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువేరి దాస్, నాయకుల ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, మండల అధ్యక్షులు చిలువేరి దాస్ లు మాట్లాడుతూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా మూడోసారి ఘనవిజయం సాధించడం ఖాయమన్నారు. పదేండ్లపాటు రూరల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసిన ఘనత బాజిరెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెన్నంటే ఉంటూ సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక కృషి చేశారని బాజిరెడ్డి చేసిన కృషి మరువలేనిది వారన్నారు. బీ ఫాం అందజేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్, ఎమ్మెల్సీ కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రూరల్‌లో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, సర్పంచ్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బిరిష్ శెట్టి, కచ్చకాయల శ్రీనివాస్, రూరల్ ఎస్సి సెల్ కన్వీనర్ పాశం కుమార్, ఎంపిటిసి చింతల దాస్, డికొండ సుధీర్, ప్రవీణ్ గౌడ్, సద్దం తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు బోధన్ విద్యార్థులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని పవర్ ఆర్చరీ శిక్షణ సంస్థ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయినట్లు కోచ్ పీర్యానాయక్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న దోమకొండ మండల కేంద్రంలోని గడికోటలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాస్థాయి జూనియర్, సీనియర్ విభాగంలో నిర్వహించిన ఆర్చరీ పోటీలలో బోధన్ పవర్ ఆర్చరీ శిక్షణ సంస్థ విద్యార్థులు ముదాసిర్, బద్రీనాథ్ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలో ఎంపికైనట్లు తెలిపారు.


ఆర్చరీ పోటీలకు ఎంపికైన శిక్షణ సంస్థ విద్యార్థులు

కందకుర్తి వద్ద ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి చెక్‌పోస్ట్ వద్ద వివిధ శాఖల ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలను చేపట్టారు. ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రకు వెళ్లే వాహనాలను, మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ తనిఖీలలో భాగంగా ఆదివారం గోపికృష్ణ, సుబ్రహ్మణ్యం, ఇర్ఫాన్, శంకర్ తదితరులు ఉన్నారు.


కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

బీ ఫామ్ అందుకున్న ఎమ్మెల్యే గణేష్


బీ ఫామ్‌ను ఎమ్మెల్యేకు అందజేస్తున్న సీఎం కేసీఆర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగానే సుమారు వందకు పైగా పార్టీ అభ్యర్థులను ఎన్నికల ముందే ప్రకటించిన విషయం తెలిసింది. అందులో భాగంగా ఆదివారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో అభ్యర్థులకు బీ ఫాములను అందజేశారు. అయితే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా బిగాల గణేష్ గుప్తాకు బీ ఫామ్‌ను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తనపై నమ్మకంతో మూడోసారి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా బీ ఫామ్‌ను అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఈసారి ఎన్నికల్లో తన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎమ్మెల్యేగా టికెట్ రావడం తనకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

బాల్కొండలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు


బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

నవతెలంగాణ-బాల్కొండ

రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో బాల్కొండ మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా సంబురాలు చేసుకున్నట్టు అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఆసరా పెన్షన్లు, రైతుబంధు డబ్బుల పెంపుతో పాటు మహిళల కోసం ప్రత్యేక స్కీమ్‌లు ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ నాగులపల్లి రాజేశ్వర్, గ్రామశాఖ అధ్యక్షుడు సాగర్ యాదవ్, ఉపసర్పంచ్ షేక్ వాహబ్, నాయకులు ఎంఏ షాహిద్, మహమ్మద్ ఇష్ఫాకరోద్దీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత్ జాగృతి నియోజకవర్గ మండల కన్వీనర్ల నియామకం

నవతెలంగాణ-ఆర్మూర్


నూతన కన్వీనర్ల నియమకం

భారత జాగృతి సంస్థాగత నియామకాలలో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశానుసారం, ప్రధాన కార్యదర్శి నవీనాచారి సూచనల మేరకు నియోజకవర్గ మండల కన్వీనర్లను నియమించారు. నియోజకవర్గంలో భారత్ జాగతి, జిల్లా అధ్యక్షులు అవంతికుమార్, నియోజకవర్గ కన్వీనర్ మక్కల సాయినాథ్ ఆధ్వర్యంలో భారత జాగతి సంస్థ బలోపేతం కొరకు ఆదివారం మండల కన్వీనర్లను నియమించారు. టౌన్ కన్వీనర్‌గా నాయుడు, మండల కన్వీనర్ ముదెల్ల నవీన్, మాక్లూర్ మండల కన్వీనర్‌గా మలావత్ రమేశ్ నాయక్, నందిపేట్ మండల కన్వీనర్ గాసోఫియన్ ఖాన్, డొంకేశ్వర్ మండల కన్వీనర్ పొగరి సంజీవ్, పట్టణ టౌన్ యూత్ కన్వీనర్ అల్లెపు రాకేశ్‌కు బాధ్యతలు అప్పచెప్పారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అవంతి రావు మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రాదాయలకు నిలువెత్తు రూపం మన భారత్ జాగతి అని అన్నారు. ఉద్యమంలో మహిళలను ఏకతాటిపై తీసుకొచ్చి బతుకమ్మ ఆడించి మహిళలను ఏకతాటిపై తీసుకొచ్చిన ఉద్యమ నాయకురాలు కవిత అని, జాగతి ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడుతూ పల్లె నుండి ప్రపంచ దేశాలలో బతుకమ్మను విశ్వవ్యాప్తం చేశారని తెలిపారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుభ్రత


శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు గోపికృష్ణ

నవతెలంగాణ-ఆర్మూర్


పట్టణంలోని రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పట్వారి గోపికష్ణ అధ్యక్షతన ఆదివారం- అరగంట సుచి శుభ్రత కార్యక్రమాన్ని పట్టణంలోని మహాలక్ష్మి కాలనీలో కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రవాస భారతీయుల సంక్షేమ వేదిక అధ్యక్షులు కోటపాటి నరసింహనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆదివారం అరగంట అనే కార్యక్రమం చాలా బాగుందని, వివిధ రంగాల్లో స్థిరపడిన వారు ఎంతో బిజీగా ఉండి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పట్వారీ గోపికష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఈ కార్యక్రమానికి విచ్చేసిన కోటపాటికి, దేవాలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పట్వారి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ, ప్రాజెక్ట్ చైర్మన్ చొక్కల రాజారాం, చరణ్‌రెడ్డి, మంచిర్యాల సురేష్ కుమార్, గోనె శ్రీధర్, వినాయక్, రాస ఆనంద్, రాస శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షులు తమ్మీ శ్రీనివాస్, పొల సుధాకర్, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తొలి జాబితాలో ముగ్గురు అభ్యర్థులు

- బోధన్ అభ్యర్థిగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి
- బాల్కొండ అభ్యర్థిగా ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి
- ఆర్మూర్ అభ్యర్థిగా వినయ్‌రెడ్డి




మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి


ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి


వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-విలేకరుల బృందం

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితాను ఆదివారం ఉదయం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ జాబితాలో నిజామాబాద్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల అభ్యర్థులకు టికెట్ కేటాయించారు. బోధన్ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, బాల్కొండ అభ్యర్థిగా ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి, ఆర్మూర్ అభ్యర్థిగా వినయ్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించింది.

బోధన్ : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాలుగోసారి పార్టీ అధిష్టానం మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డిని ప్రకటించింది. ఈ సందర్భంగా ఆదివారం ప్రకటించిన అభ్యర్థుల తొలి జాబితాలో సుదర్శన్‌రెడ్డి ఉన్నారు. సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు. మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో బోధన్ నియోజకవర్గాన్ని కంచుకోటగా మార్చారు. 1949లో నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని నవీపేట మండలం సిరన్‌పల్లి గ్రామంలో జన్మించారు. ఆయన భార్య సుచరిత. వీరికి రాధిక, రచన, రజిత్‌రెడ్డి సంతానం. 1989లో రాజకీయాల్లో చేరిన ఆయన అదే సంవత్సరం ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బోధన్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి తన సమీప టీడీపీ అభ్యర్థి అయిన రమాకాంత్‌పై 9289 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2004, 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించి మూడోసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టి హ్యాట్రిక్ సాధించారు. దాంతో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు. అనంతరం 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జరిగిన ఎన్నికలలో 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తన సమీప అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన మహమ్మద్ షకీల్ అమీర్ చేతిలో ఓడిపోయారు. అయినా నిరాశ చెందకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. జిల్లాలో ఏకైక సీనియర్ నాయకులుగా గుర్తింపు పొందారు. దాంతో ఆయనకు జిల్లా వ్యాప్తంగా అనుచరులు ఏర్పడ్డారు. 2009లో ఆయన 42,494 ఓట్లు సాధించారు. 2014లో 51,543 ఓట్లు సాధించారు. 2018లో 66,794 ఓట్లు సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా పేరు సాధించారు. మృదు స్వభావిగా పేరున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డికి నాలుగోసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది.

ఆర్మూర్ అభ్యర్థిగా వినయ్‌రెడ్డి..

ఆర్మూర్ : అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొద్దుటూరి వినయ్‌రెడ్డిని ఆదివారం పార్టీ అధిష్టానం ఖరారు చేయడంతో ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆనందంతో మునిగిపోయారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న వినయ్‌రెడ్డి గత ఎనిమిదవ నెలలో పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో అంతర్గత రాజకీయాలతో విసిగిపోయి భారమైన మనసుతో రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డికి తెలిపారు. ఎంపీ ధర్మపురి అరవింద్ కొత్త వ్యక్తులను తీసుకొచ్చి వారే పార్టీ అభ్యర్థి అంటూ ప్రచారం చేస్తుండడంతో అసహనానికి లోనై పార్టీని వీడుతున్నానని స్పష్టం చేశారు.

కుటుంబ నేపథ్యం..

వినయ్‌రెడ్డి తండ్రి పేరు ప్రొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి. తల్లి పేరు అరుణ. 23-9-1974 జన్మించిన వినయ్‌రెడ్డి ఇంజనీరింగ్ విద్యాభ్యాసం చేశారు. వృత్తిరీత్యా బిల్డర్. భార్య పేరు అనన్యరెడ్డి. కుమారుడు హ్రిధయ్ రెడ్డి, కూతురు అన్వి ఉన్నారు. మండలంలోని కోమన్‌పల్లి స్వగ్రామానికి చెందిన వినయ్‌రెడ్డి తెలంగాణ ఆవిర్భావం తర్వాత స్థానిక ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి వెన్నంటి ఉన్నారు. 2018 కి ముందు బిఆర్ఎస్‌లో ఉన్న వినయ్‌రెడ్డి బిజెపి జాతీయ నాయకులు అమిత్ షాను కలిసి రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న కె.లక్ష్మణ్ సమక్షంలో బిజెపిలో చేరారు. సేవ కార్యక్రమాలు చేస్తూ నియోజకవర్గ ప్రజలకు ఎంతో చేరువయ్యారు. డివిజన్‌లోని మాక్లూర్, నందిపేట్, ఆర్మూర్ పట్టణాలలో గల వివిధ గ్రామాలలో ఆపదలో ఉన్న వారిని ఆదుకునే స్నేహితుడిగా నిలిచారు. గ్రామాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారిని గుర్తించి వారికి అండగా నిలిచారు.

బాల్కొండ అభ్యర్థిగా సునీల్ కుమార్..

కమ్మర్‌పల్లి : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి జాబితాలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముత్యాల సునీల్ కుమార్‌కు టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు.

కుటుంబ నేపథ్యం..

ముత్యాల సునీల్ కుమార్ బీఎస్‌సీ విద్యాభ్యాసం చేపట్టారు. 31 డిసెంబర్ 1977 తేదీన జన్మించారు. తల్లిదండ్రులు ముత్యాల దేవేందర్ రెడ్డి- పద్మ. భార్య పేరు ముత్యాల దీప్తి రెడ్డి. కుమారుడు రియాన్స్ రెడ్డి, కూతురు సమన్వీ రెడ్డి ఉన్నారు. వృత్తి ఎం.డి. (ఆరెంజ్ టూర్స్ అండ్ ట్రావెల్స్). స్వగ్రామం బాల్కొండ నియోజకవర్గంలోని మెండోరా మండలంలోని సావెల్ కాగా ఆయన నివాసం ప్రజా నిలయం మోర్తాడ్, అలాగే గ్రీన్ పార్క్, జీడిమెట్ల గ్రామం, హైదరాబాద్. 2018లో బిఎస్‌పి పార్టీ తరపున బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి 42వేల ఓట్లు సాధించారు.

నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-కోటగిరి

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులతో చెలగాటమాడుతుందని సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు తెలిపారు. మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ నీళ్ళు, నిధులు, నియామకాల కోసం తెలంగాణను కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో నిరుద్యోగులు, విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగ మేఘాల మీద ఉద్యోగాల నియామక నోటిఫికేషన్ వేసి విద్యార్థులతో నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆయన విమర్శించారు. గ్రూప్2 డీఎస్సీ రద్దుమూలంగా విద్యార్థులు మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మరణించిన ప్రవళిక కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన తెలిపారు. ఉద్యోగ నియామకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి దూర దృష్టి లేకపోవడం మూలంగా ఈ గందరగోళ పరిస్థితి ఏర్పడ్డాయని ఆయన విమర్శించారు. సిపిఐ కోటగిరి మండల కార్యదర్శి ఏ విఠల్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు లక్షల రూపాయలు ఖర్చుచేసి కోచింగ్ తీసుకున్న విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. మరణించిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం 20లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ నాయకులు నల్ల గంగాధర్, భూడాల రాములు, సతీష్, గూడు, నాగిరెడ్డి, ఫహీమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఐ ఇంచార్జి రాములు

ఇతర పార్టీల వైపు చూడకూడదు

- మీ అభివృద్ధి మేం చూసుకుంటాం
- బీఆర్ఎస్ పార్టీ సంబరాలు

ధర్పల్లి జెడ్పిటిసి జగన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఇతర పార్టీల వైపు తొంగి చూడకూడదని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ధర్పల్లి జెడ్పిటిసి జగన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జడ్పిటిసి తనుజ శ్రీనివాస్‌రెడ్డి గెస్ట్ హౌస్‌లో పార్టీ కార్యకర్తల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ ఇతర పార్టీల వైపు మన కార్యకర్తలు గాని ముఖ్య నాయకులు గానీ తొంగి చూడకూడదని మీ అభివృద్ధి అంతా మేము చూసుకుంటామని పేర్కొన్నారు. వందమంది ఓట్లకు ఒకరి పేరు ఇవ్వాలని కార్యకర్తలకు పార్టీ అధ్యక్షులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అభివృద్ధి చేస్తుందని తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో వివరాలు వెల్లడిస్తూ కల్యాణలక్ష్మి ఒక లక్ష రూపాయలు ఉంటే రెండు లక్షల 116 ఇవ్వనున్నట్టు తెలియజేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ ఇచ్చే పథకం ఉందని తెలియజేశారు. ఇతర పార్టీల ప్రలోభాలకు నమ్మకుండా బీఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని సూచించారు. నిజామాబాద్ రూరల్ బీఫామ్ బాజిరెడ్డి గోవర్ధన్‌కు రావడంతో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలు కాలుస్తూ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్, జెడ్పిటిసి తనుజ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కుంచాల విమల రాజు, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు,


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ జగన్

పోలీసు ఉద్యోగులు సాధించిన యువకులకు సన్మానం

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ మండల మోచి సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన బాపూజీ నగర్ కాలానికి చెందిన సాగర్, పెంబర్తి అజయ్, పడాల శివ కుమార్ గౌడ్‌ను సన్మానించారు. మోచి సంఘం జిల్లా అధ్యక్షుడు బోధనకర్ రాజేందర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కన్న కలలను సాకారం చేయడం అభినందనీయమని కనుక యువకులు వీరిని ఆదర్శంగా తీసుకొని చదువులో కష్టపడుతూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ సతీష్‌గౌడ్, మోచి సంఘ జిల్లా కోశాధికారి కొండలేపు సాయిలు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎన్ను శ్రీధర్, భీంగల్ మోచి సంఘం అధ్యక్షులు సాయిరాం, ప్రధాన కార్యదర్శి రాచర్ల గంగాధర్, ఉపాధ్యక్షుడు కావాల గంగాధర్, కోశాధికారి శివకుమార్, కార్యదర్శి రాచర్ల రాజు, ముఖ్య సలహాదారుడు విట్టల్, సభ్యులు సందీప్, నరేష్, శేఖర్, జగదీష్, న్యూ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు రావుట్ల అరవింద్, డ్వాక్రా మహిళల కో ఆర్డినేటర్ జలజ, కాలనీవాసులు ఈశ్వర సాయి తదితరులు పాల్గొన్నారు.


పోలీసు ఉద్యోగం సాధించిన వారిని సన్మానించిన దృశ్యం

కాంగ్రెస్ నాయకుల సంబరాలు


కమ్మర్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యర్తల సంబురాలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/రెంజల్/బాల్కొండ

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి జాబితాలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముత్యాల సునీల్ కుమార్‌కు టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని ఉప్లూర్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముత్యాల సునీల్ కుమార్‌కు అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముత్యాల సునీల్ కుమార్‌కు టికెట్ కేటాయించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి, పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకుల తరపున, కార్యకర్తల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాలెపు నరసయ్య, బుచ్చి మల్లయ్య, సింగిరెడ్డి శేఖర్, నిమ్మ రాజేంద్రప్రసాద్, నల్ల గణేష్‌గుప్తా, వడ్డే మారయ్య, రాజాగౌడ్, సుంకెట శ్రీనివాస్, వేములవాడ జగదీష్ పాల్గొన్నారు.

సాటాపూర్ చౌరస్తాలో..

రెంజల్ : బోధన్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డికి అధిష్టానవర్గం టికెట్ ఖరారు చేయడంతో, రెంజల్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్ ఆధ్వర్యంలో సాటాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులందరూ టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో పార్టీ కీలక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, సురేందర్‌గౌడ్, ధనుంజయ్, జి.సాయిరెడ్డి, సిహెచ్.రాములు, గయాసోద్దీన్ జావిద్ ఉద్దీన్, లచ్చేవారు నితిన్, గంగా కృష్ణ, ఎమ్మెల్ రాజు, చీరడి రవి, బుడిగ రవి, గోసుల గంగా కిషన్, సల్మాన్ ఖాన్, రహీం ఖాన్, కార్తీక్, సిద్ధ సాయి, శంషుద్దీన్, గైన కిరణ్, సద్దాం, గంగారెడ్డి, నీరడ్డి సాయిలు, భూడ్డు తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ : కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల తొలి జాబితా విడుదల చేసింది. అందులో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముత్యాల సునీల్ కుమార్ పేరు ఖరారు కావడంతో బాల్కొండ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పటాకులు కాల్చి సంబరాలు జరిపారు .ఈ సంబరాలలో నాయకులు ప్రవీణ్ గౌడ్, యునుస్,సంజీవ్ గౌడ్, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


బాల్కొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యర్తల సంబురాలు